# వంటగ్యాస్ లీక్‌తో అగ్నిప్రమాదం... తల్లి, కూతురు మృతి




**చేవెళ్ల ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. వంటింట్లో గ్యాస్ లీక్ కావడంతో సంభవించిన అగ్నిప్రమాదంలో తల్లి, కూతురు ప్రాణాలు కోల్పోయారు. చేవెళ్ల మండలం కందవాడ అనుబంధ గ్రామం నారాయణదాస్‌గూడ లో తెల్లవారుజామున శ్రీనివాస్ నివాసంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వంటగ్యాస్ లీక్ కారణంగా మంటలు వేగంగా వ్యాపించినట్లు సమాచారం. ఈ ఘటనలో లావణ్య (40), ఆమె కుమార్తె ప్రార్థన (పావని) (13) తీవ్రంగా కాలిపోయారు. పొరుగువారు గమనించి వెంటనే వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా మారింది. మొదట చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఇద్దరూ మృతిచెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 14 ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10




## దివ్యాంగులు సైతం వ్యాపారంలో రాణించాలనేదే

# ప్రధాని మోడీ లక్ష్యం

-చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

-శంషాబాద్ లో దివ్యాంగులకు ట్రై సైకిల్లు, ఎలక్ట్రిక్ ట్రై సైకిల్లు, వీల్ చైల్డ్ పంపిణీ చేసిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



రాజేంద్రనగర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) దివ్యాంగులు సైతం వ్యాపారంలో రాణించాలనేదే ప్రధాని మోడీ లక్ష్యం అని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో శంషాబాద్ మహిళా మండలి కమ్యూనిటీ హాల్లో అలిమ్ కో ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ తెలంగాణ �currently ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆఫీస్ వారు దివ్యాంగులకు

# శ్రీగణేష్ చొరవతో సద్దుమణిగిన అంబేద్కర్ విగ్రహ వివాదం



బోయిన్‌పల్లి, ఏప్రిల్ 13. (ప్రజా జ్యోతి):వెస్ట్ మారేడ్‌పల్లిలోని వాల్మీకి నగర్ కమ్యూనిటీ హాల్ ఎదుట ఇటీవల యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిఆర్ అంబేద్కర్ విగ్రహం తొలగింపుతో ఏర్పడిన వివాదం ఎమ్మెల్యే శ్రీ గణేష్ చొరవతో సద్దుమణిగింది.వెస్ట్ మారేడ్‌పల్లిలోని వాల్మీకి నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే కంటోన్మెంట్ బోర్డు అధికారులు ఆ విగ్రహాన్ని తొలగించడంతో స్థానికంగా వివాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. సోమవారం కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అరవింద్ కుమార్ దివేది ను ప్రత్యేకంగా కలిసి విగ్రహాన్ని తిరిగి యథాస్థానంలో ప్రతిష్టించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే విన్నపానికి సీఈఓ సానుకూలంగా స్పందించి విగ్రహ ఏర్పాటుకు అంగీకరించారు. అనంతరం పోలీస్ ఉన్నతాధికారులతో కూడా ఎమ్మెల్యే మాట్లాడి, కంటోన్మెంట్ బోర్డు అధికారులతో సమన్వయం చేసి సమస్యకు పరిష్కారం చూపారు. ఎమ్మెల్యే సూచనల మేరకు పోలీస్,

# ప్రభుత్వ ఉద్యోగినని నమ్మించి కోటిన్నర కట్నం

హైదరాబాద్ ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి ) : మ్యాట్రిమోనీ వెబ్‌సైట్ల ద్వారా పెళ్లి సంబంధాలు వెతుకుతున్న వారిని ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న మరో ఘరానా మోసగాడి ఉదంతం హైదరాబాద్‌లో వెలుగుచూసింది. తనను తాను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా పరిచయం చేసుకుని. ఏకంగా కోటిన్నర రూపాయల కట్నం డిమాండ్ చేసిన కేటుగాడిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే. నల్గొండ జిల్లా మాడుగుల మండలం చెరువుపల్లి గ్రామానికి చెందిన పనస మధు గౌడ్ అనే యువకుడు జీవనోపాధి కోసం హైదరాబాద్ వచ్చి అల్కాపురి ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. ఎన్ని సంబంధాలు చూసినా పెళ్లి సెట్ కాకపోవటంతో మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో రిజిస్టర్ చేసుకున్నాడు. ఫుడ్




# రాఘవేంద్ర కాలనీ లో నూతన కమిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం



# చోరీకి గురైన మొబైల్ ఫోన్ల రికవరీ

**- 20 మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన శామీర్ పేట్ పోలీసులు**
**- ఏసిపి చక్రపాణి ఆధ్వర్యంలో బాధితులకు అప్పగింత**



**శామీర్ పేట్, ఏప్రిల్ 13,(ప్రజాజ్యోతి)** శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు నెలలో దొంగలించబడిన మొబైల్ ఫోన్లను పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో రికవరీ చేశారు. సోమవారం జవహర్ నగర్ డివిజన్ ఏసీపీ చక్రపాణి ఆధ్వర్యంలో బాధితులకు సెల్ ఫోన్ లను అందజేశారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్యుప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) టెక్నాలజీ ద్వారా ఫోన్లను గుర్తించి రికవరీ చేశారు. ఈ సందర్భంగా ఏసిపి చక్రపాణి మాట్లాడుతూ.. శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్లు పోయినట్లు 32ఫిర్యాదు వచ్చాయని సీఈఐఆర్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా ఫిర్యాదులను నమోదు చేసి 20ఫోన్ లను రికవరీ చేసినట్లు,వీటి విలువ సుమారు 5లక్షలు ఉంటుందని తెలిపారు. సెల్ ఫోన్ పోయినప్పుడు లేదా దొంగలించబడినప్పుడు, సీఈఐఆర్ వెబ్సైట్లో ఫోన్ వివరాలు నమోదు చేయడం ద్వారా దాన్ని తిరిగి పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఫోన్ పోయిన వారందరూ వెంటనే తమ ప్రాంత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, తద్వారా దర్యాప్తు వేగంగా సాగుతుందని సూచించారు. ఫోన్లు తిరిగి అందుకున్న బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ, "పోయిన ఫోన్లు మళ్లీ దొరకవని అనుకున్నాం, కానీ పోలీస్ శాఖ ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి వాటిని రికవరీ చేయడం చాలా ఆనందంగా ఉంది," అని పేర్కొన్నారు. వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనాథ్ అడ్మిన్ ఎస్సై సోమిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హత్యల కన్నా రోడ్డు ప్రమాదాలలోనే ఎక్కువ మంది మృతి

**ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**
**కాలనీలలో ట్రాఫిక్ నియంత్రణల కొరకు కమిటీలు వేసుకోవాలి**
**హైదరాబాద్ ట్రాఫిక్ 1 డిసిపి అవినాష్ కుమార్,**
**శంషాబాద్ డిసిపి రాజేష్**
**శంషాబాద్ లోని బేగం గార్డెన్ లో అరైవ్,**
**అలైవ్ లో భాగంగా రోడ్ సేఫ్టీ గ్రామసభ**
**పాల్గొన్న హైదరాబాద్ ట్రాఫిక్ 1 డిసిపి అవినాష్ కుమార్, శంషాబాద్ డిసిపి రాజేష్, శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం**



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** హత్యల కన్నా రోడ్డు ప్రమాదాలలోనే ఎక్కువ మంది మృతి చెందుతున్నారని హైదరాబాద్ ట్రాఫిక్ 1 డిసిపి అవినాష్కుమార్, శంషాబాద్ డిసిపి రాజేష్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని బేగం గార్డెన్ లో సోమవారం అరైవ్, అలైవ్ లో భాగంగా రోడ్ సేఫ్టీ గ్రామసభ హైదరాబాద్ ట్రాఫిక్ 1 డిసిపి అవినాష్ కుమార్, శంషాబాద్ డిసిపి రాజేష్, శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం పాల్గొని ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం రోడ్డు ప్రమాదాలు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయన్నారు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకుని ఎలిమెంట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనం నడిపితే ఎలాంటి ప్రమాదాలు జరగవున్నారు. ఎలిమెంట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపి ఎంతో మంది తలకు తీవ్ర గాయాలు మృత్యువాత పడ్డ ఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణా నష్టం తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అన్నారు. కారు నడిపే ప్రతి ఒక్కరు సీటు బెల్టు పెట్టుకొని వాహనాన్ని నడపాలి అన్నారు మైనర్ లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, మైనర్ వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు మర్డర్ కేసుల కన్నా రోడ్డు ప్రమాదాల కేసులు నిత్యం పెరిగిపోయాయని అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రతి కాలనీలో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేకంగా కమిటీలు వేసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు ప్రమాదాలు నివారణ కొరకు ట్రాఫిక్ పోలీసులకు సమాచారం వస్తే కాలనీలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వారిని చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్,ఆర్జీఐఏ సిఐ సంజీవ్, ట్రాఫిక్ ఎస్ఐలు, ట్రాఫిక్ పోలీసులు, వివిధ పార్టీల నాయకులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



# నియమాలు పాటించడంతో ప్రమాదాల నియంత్రణ




**ఏసీపీ కేపీవీ రాజు**

**డ్రంక్ అండ్ డ్రైవ్ అనర్థాలకు దారి తీసే ప్రమాదం**

**సురక్షిత ప్రయాణమే అరైవ్ అలైవ్ ముఖ్య ఉద్దేశ్యం**

**యాచారం, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** రహదారి భద్రత నియమాలు పాటించడం వల్లే ప్రతి ఒక్కరు తమ గమ్యాలకు సురక్షితంగా చేరుకుంటారని తద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చని ఏసీపి కేపీవి రాజు చెప్పారు. మేడిపల్లిలోని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ లో భాగంగా బేగరికంచెలో రోడ్డు నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రధానంగా మైనర్లు వాహనాల నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాహనాలు నడిపితే తల్లిదండ్రులకు, యజమానులకు జరిమానా విధించనున్నట్లు చెప్పారు. పైపెచ్చు తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. హెల్మెట్, సీటు బెల్టు వాడకం భారం కాదని భద్రత అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్నో అనర్థాలకు దారితీస్తున్నాయని నిత్యం ఎక్కడో ఓ చోట జరుగుతున్న రోడ్డు ప్రమాద సంఘటనలు ఇందుకు నిదర్శనం అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తో జరగరాని సంఘటన జరిగితే కుటుంబాలు రోడ్డున పడుతాయన్నారు. అందుకే మద్యం సేవించి వాహనాలు నడపొద్దన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అన్నారు. వాహనదారులు తమ వెంట అవసరమైన పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. వాహనదారులు తమ ప్రయాణంలో సురక్షితంగా చేరుకోవాలన్నదే అరైవ్ అలైవ్ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, ఎస్సై వంశీ, సిబ్బంది ప్రజలు ఉన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి శుభకార్యాలు మరియు అంబేద్కర్ జయంతి వేడుకల ఆహ్వాన పత్రికలను మరియు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ లోని వారి నివాసంలో నియోజకవర్గానికి సంబంధించిన స్థానిక ప్రజలు పలు సమస్యలపై కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం మరియు రోడ్లు మరియు మంచినీటి సరఫరా వంటి సమస్యలపై వారిని కలిసి వినతి పత్రాలను అందించారు..వారు తక్షణమే స్పందిస్తూ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి కొన్నిటిని తక్షణమే పరిష్కరించారు మరికొన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## కొత్వాల్ గూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా చిన్నగండు రాజేందర్ నియామకం



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని కొత్వాల్గూడ డివిజన్కు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సిద్ధాంతి బస్తీకి చెందిన ఉద్యమకారుడు, సీనియర్ నాయకుడు చిన్నగండు రాజేందర్ను ఏకగ్రీవంగా నియమించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ పట్ల నిబద్ధతతో పాటు ప్రజాసేవలో అనుభవం ఉన్న చిన్నగండు రాజేందర్ను ఈ బాధ్యతలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆయన నాయకత్వంలో కొత్వాల్గూడ డివిజన్లో పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండాలని సూచించారు. కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నగండు రాజేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి మరియు ప్రజల సేవ కోసం నిబద్ధతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కోణమొల్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు దేవరంపల్లి బుచ్చిరెడ్డి, జయసింహ, వీరమల్ల హన్మంత్ ముదిరాజ్, గుంటి చరణ్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**ఉప్పల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** ఉప్పల్ చిలకానగర్ సబ్ స్టేషన్ దగ్గరలో ఒక మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడు అనే సమాచారం ప్రకారం ఉప్పల్ పోలీస్ వారు సంఘటన స్థలానికి చేరుకొని చూడగా అట్టి మగ వ్యక్తి వయస్సు 60 నుండి 65 సం.లు మధ్య కలిగి చనిపోయి ఉన్నాడు అని, చుట్టూ ప్రక్కల వారిని విచారించగా అట్టి వ్యక్తి గత 5 సంవత్సరాల నుండి చుట్టూ ప్రక్కల ఏరియాలలో బిక్షాటన చేస్తూ అక్కడక్కడే ఉంటున్నట్టు తెలిసింది. అట్టి మృత దేహం వద్ద అతనికి సంబంధించిన ఎటువంటి ఆధారాలు లభించలేదని, బ్లూ, రెడ్ కలర్ టి షర్ట్, బ్లాక్ జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు అని, ఇట్టి విషయం పై ఉప్పల్ పోలీస్ వారు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్ మార్టం కొరకై గాంధీ హాస్పిటల్ మార్చురీకి తరలించి దర్యాప్తు జరుపుతున్నాం అని ఇట్టి వ్యక్తి గురించి ఎలాంటి వివరాలు తెలిసిన ఉప్పల్ పోలీస్ వారికి తెలియచేయగలరని ఉప్పల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపినారు.

## దోమల సమస్య పరిష్కరించండి

**- జోనల్ కమిషనర్ కు సాయిజెన్ వినతి**



**ఉప్పల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** నాచారం డివిజన్లోని హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు పటేల్ కుంట చెరువులలో విపరీతమైన గుర్రపు డెక్క పెరిగి ఉన్నది. గుర్రపుటక్క తొలగింపు పనులు చేపట్టడానికి కోటి 20 లక్షల రూపాయల నిధులు కూడా మంజూరై సుమారు రెండు నెలలు గడుస్తున్నా కానీ గుర్రపు డెక్క తొలగింపు పనులు ఇప్పటికీ చేపట్టలేదని జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ అధికారుల అలసత్వం వల్లనే పనులు చేపట్టడం లేదని తక్షణమే గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభించాలని జోనల్ కమిషనర్ను కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వెంటనే అధికారులకు ఫోన్ చేసి తక్షణమే పటేల్ కుంట చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్ట బుచ్చన్న గౌడ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి -- అల్వాల్ సీఐ ప్రశాంత్




**అల్వాల్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ (జి హెచ్ ఎం సి) ఎదురుగా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అల్వాల్ సర్కిల్ కార్యాలయం ముందు సోమవారం 'అలైవ్ అరైవ్' రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్వాల్ సీఐ ప్రశాంత్ ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లావణ్య, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు. ప్రజలతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అల్వాల్ ఎస్సై రాఘవేందర్, ట్రాఫిక్ ఎస్సైలు కిషోర్, రాజశేఖర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతన గృహప్రవేశంలో ముఖ్య అతిథిగా బండి సంజయ్ తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** కాప్రా డివిజన్ పరిధిలోని చంద్రపూరి ఎక్స్టెన్షన్ లో జరిగిన బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయికిరణ్ నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి హాజరై వారి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగణేష్ చొరవతో సద్దుమణిగిన అంబేద్కర్ విగ్రహ వివాదం

**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 13. (ప్రజా జ్యోతి):** వెస్ట్ మారేడ్‌పల్లిలోని వాల్మీకి నగర్ కమ్యూనిటీ హాల్ ఎదుట ఇటీవల యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిఆర్ అంబేద్కర్ విగ్రహం తొలగింపుతో ఏర్పడిన వివాదం ఎమ్మెల్యే శ్రీ గణేష్ చొరవతో సద్దుమణిగింది. వెస్ట్ మారేడ్‌పల్లిలోని వాల్మీకి నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే కంటోన్మెంట్ బోర్డు అధికారులు ఆ విగ్రహాన్ని తొలగించడంతో స్థానికంగా వివాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. సోమవారం కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అరవింద్ కుమార్ దివేది ను ప్రత్యేకంగా కలిసి విగ్రహాన్ని తిరిగి యథాస్థానంలో ప్రతిష్టించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే విన్నపానికి సీఈఓ సానుకూలంగా స్పందించి విగ్రహ ఏర్పాటుకు అంగీకరించారు. అనంతరం పోలీస్ ఉన్నతాధికారులతో కూడా ఎమ్మెల్యే మాట్లాడి, కంటోన్మెంట్ బోర్డు అధికారులతో సమన్వయం చేసి సమస్యకు పరిష్కారం చూపారు. ఎమ్మెల్యే సూచనల మేరకు పోలీస్, కంటోన్మెంట్ అధికారులు కలిసి విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా యువజన, దళిత సంఘాల



సభ్యులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎలాంటి అవమానం జరగకూడదనే ఉద్దేశంతోనే తాను స్వయంగా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# గంగా అవెన్యూలో కంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన

**- మాజీ కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్**

**- 24 లక్షలతో 2300 గజాల స్థలానికి భద్రతా గోడ నిర్మాణం ప్రారంభం**



**అల్వాల్ , ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి )** ప్రాంత అభివృద్ధి దిశగా గంగా అవెన్యూలో మరో ముఖ్యమైన అడుగు పడింది. స్థానికంగా ఉన్న ఖాళీ స్థలానికి రక్షణ కల్పించేందుకు నిర్మించనున్న కంపౌండ్ వాల్‌కు సోమవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు 2300 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలానికి ?24 లక్షల అంచనా వ్యయంతో ఈ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్ట్ మైనాంపల్లి హనుమంత్ రావు గారి ప్రత్యేక చొరవతో మంజూరైన నిధులతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, కాలనీ అభివృద్ధి మరియు భద్రత దృష్ట్యా కంపౌండ్ వాల్ నిర్మాణం ఎంతో అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ స్థలాన్ని సామాజిక అవసరాలకు వినియోగించుకునే అవకాశం కూడా కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జోసెఫ్ రెడ్డి (అధ్యక్షుడు), రెహ్మాన్ (ఉపాధ్యక్షుడు), సంతోష్ రెడ్డి, రాజు, మహేష్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అంజనేయులు, కల్పన, లక్ష్మీ ప్రసన్న, సరళ, ధనలక్ష్మి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదే విధంగా సమీప కాలనీల ప్రతినిధులు కూడా హాజరై ఐక్యతను చాటుకున్నారు. ఎంఈఎస్ కాలనీ నుంచి చంద్రశేఖర్ రెడ్డి బృందం, కాశీపురం కాలనీ నుంచి మహిపాల్ రావు బృందం, ఎంహెచ్ఆర్ మరియు శ్రీనివాసిక కాలనీల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చిన విజయలక్ష్మి బాల్ రెడ్డి

**- సొంత నిధులతో కందవాడ 6వ వార్డు పోచమ్మ గుడి వద్ద బోరు ఏర్పాటు**

**చేవెళ్ల, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):** తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న కందవాడ 6 వ వార్డు ప్రజలకు ఉపశమనం లభించింది. అధికార యంత్రాంగం స్పందన లేకపోవడంతో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన శేరి విజయలక్ష్మి బాల్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి సొంత నిధులతో పోచమ్మ గుడి వద్ద బోరు త్రవ్వించారు. సోమవారం చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికుల దాహార్తిని తీర్చడంలో కీలకంగా మారింది. తన తండ్రి శేరి శ్రీశైలం రెడ్డి జ్ఞాపకార్థంగా ఈ బోరు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. గుడికి వచ్చే భక్తులతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యను గుర్తించి ముందుకు వచ్చిన విజయలక్ష్మి బాల్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో శేరి పెంటా రెడ్డి, ఎం. ఉమాశంకర్ రెడ్డి, కె. మల్లారెడ్డి, దశరథ్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, జనార్ధన్, రాజు పాల్గొన్నారు



# ప్రభుత్వ ఉద్యోగినని నమ్మించి కోటిన్నర కట్నం

**-ప్రీ-వెడ్డింగ్ షూట్ పేరుతో రూమ్‌కి పిలిచి అడ్డంగా బుక్కయ్యాడు**

**హైదరాబాద్ ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి ) :**మ్యాట్రిమోనీ వెబ్‌సైట్ల ద్వారా పెళ్లి సంబంధాలు వెతుకుతున్న వారిని ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న మరో ఘరానా మోసగాడి ఉదంతం హైదరాబాద్‌లో వెలుగుచూసింది. తనను తాను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా పరిచయం చేసుకుని. ఏకంగా కోటిన్నర రూపాయల కట్నం డిమాండ్ చేసిన కేటుగాడిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే. నల్గొండ జిల్లా మాడుగుల మండలం చెరువుపల్లి గ్రామానికి చెందిన పనస మధు గౌడ్ అనే యువకుడు జీవనోపాధి కోసం హైదరాబాద్ వచ్చి అల్కాపురి ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. ఎన్ని సంబంధాలు చూసినా పెళ్లి సెట్ కాకపోవటంతో మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో రిజిస్టర్ చేసుకున్నాడు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చర్లపల్లి విభాగంలో గ్రేడ్–3 టెక్నికల్ మేనేజర్‌గా పనిచేస్తున్నట్లు ఫేక్ ప్రొఫైల్ క్రియేట్ చేశాడు. ఆ తర్వాత నల్గొండకు చెందిన ఒక యువతి కుటుంబాన్ని మోసగించేందుకు ప్లాన్ వేశాడు. తన హోదాను నిరూపించుకోవడానికి నకిలీ ఐడీ కార్డును కూడా సృష్టించి తాను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగనంటూ వారిని నమ్మించాడు. యువతి కుటుంబం ఆర్థికంగా బాగా స్థిరపడిన వారని తెలుసుకున్న నిందితుడు. తొలుత రెండు కోట్లు కట్నం కావాలని పట్టుబట్టాడు. చివరకు చర్చల అనంతరం కోటిన్నర రూపాయలు కట్నం ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఇరు కుటుంబాల సమక్షంలో నిశ్చితార్థం కూడా వైభవంగా జరిపించారు. అయితే. నిశ్చితార్థం తర్వాత మధు అసలు స్వరూపం బయటపడటం మొదలైంది. ఇటీవల ప్రీ–వెడ్డింగ్ షూట్ పేరుతో యువతిని చైతన్యపురిలోని ఒక గదికి పిలిపించిన నిందితుడు మధు అక్కడ ఆమెను అనుమానిస్తూ అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా తీవ్రమైన




వేధింపులకు గురిచేశాడు. అతని వింత ప్రవర్తన, వేధింపులతో భయపడిపోయిన యువతి. వెంటనే తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది. దీంతో అనుమానం వచ్చిన బాధితురాలి కుటుంబం అతడు పనిచేస్తున్నట్లు చెప్పిన ఎఫ్.సి.ఐ కార్యాలయంలో ఆరా తీసింది. అక్కడ పనస మధు పేరుతో ఎవరూ పనిచేయడం లేదని అతను చూపించిన ఐడీ కార్డు నకిలీదని తెలియడంతో అమ్మాయి తల్లిదండ్రులు షాక్‌కు గురయ్యారు. మోసపోయినట్లు గ్రహించి వెంటనే చైతన్యపురి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి నిందితుడు పనస మధును ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. పెళ్లి పేరుతో భారీగా సొమ్మును కాజేయాలని చూసిన ఈ కేటుగాడిని ప్రస్తుతం రిమాండ్‌కు తరలించారు. మ్యాట్రిమోనీ వెబ్‌సైట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. చాలా మంది పెళ్లి పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. పెళ్లిళ్లు కుదుర్చుకునే విషయంలో అప్రమత్తత అవసరమని అంటున్నారు.

# వేళకు బస్సులు లేక ప్రయాణికుల ఇక్కట్లు

## ప్రయాణికుల భద్రతను విస్మరిస్తున్న ఆర్టీసీ అధికారులు

**యాచారం, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)**: ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ ముఖ్య లక్ష్యమని చెబుతున్న అది మాత్రం ప్రయాణికులను చేరవేసే విషయంలో ఎక్కడ కనిపించడం లేదని పలువురు ప్రయాణికులు తమ ఆవేదన వెలిబుచ్చారు. సోమవారం యాచారం నుంచి కందుకూరు వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం ఇబ్బందులు పడ్డారు. యాచారం నుంచి కందుకూరు వెళ్లే ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల రాకపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నిన్న వచ్చిన బస్సు ఇవాళ వస్తుందో రాదో తెలియని పరిస్థితి నెలకొందని చెప్పారు. బస్సులు సమయానికి రాకపోవడంతో పాటు, వారంలో కొన్ని రోజులు అసలు రావడం లేదని వారు వాపోతున్నారు. దీనివల్ల ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని, అక్కడ భద్రత లేకపోవడంతో పాటు అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆవేదన చెందారు. ప్రయాణానికి ఆర్టీసీ అత్యంత ప్రాధాన్యత నిస్తోందని చెబుతున్న ఇందుకు ఆర్టీసీ భిన్నంగా వ్యవహరిస్తుందన్నారు. బస్సులు లేకపోవడంతో ప్రయాణికుల సమస్య తీరడం



లేదన్నారు. ప్రయాణికుల సమస్యలు వాస్తవ పరిస్థితుల్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తే వారి స్పందన కరువైంది. అధికారులు ఇకనైనా స్పందించి క్రమం తప్పకుండా వేళకు బస్సుల నడపాలని కోరారు.

# తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించిన జంపన ప్రతాప్ కుటుంబం



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 13.(ప్రజా జ్యోతి)**: పాపాలను తొలగించి కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవం, వడ్డీకాసులవాడు అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి ను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. తిరుమలలోని తిరుమల వెంకటేశ్వర టెంపుల్ లో ప్రత్యేక దర్శనం చేసి స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా భక్తులందరినీ రక్షించి ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండేలా చూడాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు జంపన ప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జంపన విద్యావతి, పవన్, లావణ్య, రిషిత్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కిష్టమ్మ ఎన్‌క్లేవ్‌లో పౌర సమస్యలపై ప్రత్యక్ష పరిశీలన

## - మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హామీ -- త్వరితగతిన పరిష్కారానికి చర్యలు

**అల్వాల్, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి )** అల్వాల్ సర్కిల్ పరిధిలోని కిష్టమ్మ ఎన్‌క్లేవ్‌లో నెలకొన్న పౌర సమస్యలను సమగ్రంగా తెలుసుకునేందుకు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి , టీపీ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి కలిసి కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా యాదగిరి, సాజిద్, మహేందర్ తదితరులు కూడా వారితో పాటు పాల్గొన్నారు. కాలనీలోని వివిధ ప్రాంతాలను పరిశీలిస్తూ స్థానిక నివాసితులతో నేరుగా మమేకమైన మాజీ కార్పొరేటర్, వారి సమస్యలను శ్రద్ధగా వినిపించుకున్నారు. నివాసితులు ముఖ్యంగా పార్క్ అందాల అభివృద్ధి, చెట్ల కొమ్మల తొలగింపు (ప్రూనింగ్), అలాగే విద్యుత్ సరఫరా మెరుగుదల కోసం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు అవసరాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పార్క్ ప్రాంతం నిర్లక్ష్యంగా మారడంతో పిల్లలు, వృద్ధులకు అసౌకర్యంగా మారిందని, చెట్ల కొమ్మలు ప్రమాదకరంగా వేలాడుతూ ఉండటం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని కాలనీవాసులు తెలిపారు. అలాగే, సరిపడని విద్యుత్ వసతుల కారణంగా తరచూ లో వోల్టేజ్ సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను పరిశీలించిన శాంతి



శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారం తమ ప్రాధాన్యత అని పేర్కొంటూ, అవసరమైన ప్రతీ చర్యను వేగవంతం చేస్తామని తెలిపారు. టీపీ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీలో భద్రతా పరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని, ప్రజలు పోలీసులతో సహకరించాలని సూచించారు. సమిష్టి కృషితోనే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవు

# రాఘవేంద్ర కాలనీ లో నూతన కమిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్(కుత్బుల్లాపూర్ డివిజన్)పరిధి రాఘవేంద్ర కాలనీ లో ఎం.పి లాడ్స్ ఫండ్స్ మరియు కాలనీ సభ్యుల సహకారంతో నూతనంగా నిర్మించిన కాలనీ కమిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కమిటీ హాల్ ని ప్రారంభించిన బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు నారాయణ,వెంకటేశ్వర రెడ్డి,మల్లారెడ్డి,ఉమాపతి,మల్లేష్ గౌడ్,కోటేశ్వరరావు,సతీష్,బాలరాజు,నర్సింహా రెడ్డి,సతీష్ చక్రవర్తి,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,శ్రీనివాస్ ముదిరాజ్,నందు గౌడ్,సందీప్ గౌడ్,మహేష్,శ్రవణ్,వర్మ,శివ తదితరులు పాల్గొన్నారు.

# “అరైవ్ అలైవ్” కార్యక్రమం -- 4వ దశ ప్రారంభం

## - గుంతలు పూడుస్తున్న ఏసిపి శంకర్ రాజ్



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 13.(ప్రజా జ్యోతి)**: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్” కార్యక్రమం 4వ దశను ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18, వరకు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు కార్యక్రమాన్ని సోమవారం తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్. పీ. పంప్ వద్ద, తిరుమలగిరి ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమం మల్కాజిగిరి ట్రాఫిక్–1 డిసిపి రాహుల్ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో, తిరుమలగిరి డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, బాధ్యతాయుతమైన వాహనదారిత్వం అవసరాన్ని వివరించారు. ప్రయాణికులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా అనుసరించాలని అధికారులు సూచించారు. అలాగే రోడ్డు భద్రత ప్రమాణం చేయిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం సజావుగా నిర్వహించడానికి మరియు ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు ముందుగా అక్కడి రహదారిలో ఉన్న గుంతలను పూడ్చివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఐ. వి. రామనయ్య, ట్రాఫిక్ సబ్–ఇన్స్పెక్టర్లు, లా ఒ ఆర్డర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాం: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ ప్రజల శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.

# బాచుపల్లిలో ఘనంగా శ్రీ రాజరాజేశ్వర--పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం; ముఖ్య అతిథిగా కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి పరిధి నందనవనం కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వర (మరకత లింగం) సహిత పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలయ నిర్మాణకర్త చెనమేని మహేష్ ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- జోనల్ అధికారి భీమయ్య**
**- దరఖాస్తుల సమర్పణకు గడువు ఈ నెల 25**



**యాచారం, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** 2026-27 ఏడాదికి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో జూనియర్ ఇంటర్ ప్రవేశాలకై ఆసక్తి గల అభ్యర్థుల నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సరూర్నగర్ జోనల్ అధికారి భీమయ్య చెప్పారు. సోషల్ వెల్ఫేర్, రెగ్యులర్ జూనియర్ కాలేజీలు, వృత్తి విద్యా, సైనిక కళాశాలలలో మొదటి ఏడాదికోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 15న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒకటి వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఈనెల 25 వరకు గడువు ఉందన్నారు. దరఖాస్తుల సమర్పణ ఈనెల 6 నుంచి 25 వరకు చివరి తేదీ అని చెప్పారు. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని చెప్పారు. ఆసక్తి కలిగిన వారంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ



**తలకొండపల్లి ఏప్రిల్13 (ప్రజాజ్యోతి);** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సోమవారం అంగన్వాడీ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ భూమి పూజ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడాతూ...చిన్నారులను దృష్టిలో ఉంచుకొని సరైన సదుపాయాలతో నూతన అంగన్వాడీల నిర్మాణాలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ. 12లక్షల రూపాయలతో ప్రత్యేక నిధులు కేటాయించారని తెలిపారు. చిన్నారులకు అనువైన విధంగా అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. శాశ్వత భవనాలు ఏర్పాటు చేసి మౌలిక వసతులతో చిన్నారులకు మంచి సదుపాయాలు కల్పించేందుకు వీలుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి అంజనేయులు ముదిరాజ్,సెక్రటరీ రమేష్ నాయక్,మాజీ సర్పంచ్ మణెమ్మయాదయ్య,ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి,యాదయ్య,జానయ్య,వార్డు మెంబర్ దొరుబాయి లాలమ్మ జంగయ్య,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావని, అంగన్వాడీ ఉపాధ్యాయులు పద్మ,లక్ష్మి దేవి,ఆయాలు,యువకులు యాదయ్య,శేఖర్ ,పాండు,మల్లేష్,రమేష్,నర్సింహా,కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## సంకేపల్లిగూడ గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య



**షాబాద్ ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి )**సోమవారం మండల పరిధిలోని సంకేపల్లిగూడ ప్రాథమిక పాఠశాల ఆవరణలో 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య శాఖ వారు ఇస్తున్నసూచనలు, సలహాలను తప్పని సరిగా పాటించాలని చెప్పారు. నిరంతర దగ్గు, జ్వరం ఉంటే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా అవసరమైతే తప్పా బయటకు రాకూడదని సూచించారు. సకల సౌకర్యాలున్నా ఆరోగ్యంగా లేకపోతే అంతా వ్యర్థమని తెలిపారు. హోటల్లో లభ్యమవుతున్న కల్తీ ఆహారంతో అనారోగ్య సమస్యలు ఎక్కువ అవుతున్నాయని చెప్పారు. బయట తినడం తగ్గించి, ఇంటి భోజనమే చేయాలని సూచించారు. వైద్య పరీక్షల్లో అవసరమైన వారిని నగరానికి రిఫర్ చేసి వైద్యం చేయించనున్నట్లు వెల్లడించారు. రోడ్డు సెఫ్టీ పై సమావేశం..99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ - అలైవ్ రోడ్డు సెఫ్టీ కార్యక్రమ సమావేశం సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య అధ్యక్షతన నిర్వహించారు. స్కూల్ హెచ్ఎం, ఆశ కార్యకర్త, అంగన్ వాడీ టీచర్ తో పాటు గ్రామానికి చెందిన పలువురితో రోడ్డు సెఫ్టీ కమిటీ ని ఎన్నిక చేశారు. రోడ్డు కు పరిసర ప్రాంతంలో గల పొదలను తొలగింపజేయాలని చర్చించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, ఉప సర్పంచ్ జి. ప్రభాకర్, వార్డు సభ్యులు జయమ్మ, బొగ్గుల సత్తయ్య, కార్యదర్శి ఫయాజ్, హెచ్ఎం ఎం.ఎల్. నాయుడు, అంగన్ వాడీ టీచర్ పద్మావతి, పట్నం అంజిరెడ్డి, వైద్య సిబ్బంది రాజకుమారి, ఆశ కార్యకర్త బొగ్గుల గౌరి తదితరులు పాల్గొన్నారు.

# సజ్జన్ పల్లిలో అంబేద్కర్ విగ్రహా విష్కరణకు సిద్ధం

**- 135వ జయంతి వేడుకలకు ప్రముఖుల రాక**
**- యువత అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలి బేగరి రాజు**
**- గ్రామస్థుల సహకారంతో మహోత్సవం విజయవంతం చేయాలి**



**మొయినాబాద్ : ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)**సజ్జన్ పల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు పిలుపునిచ్చారు. సోమవారం నిర్వహించిన పత్రిక విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా బేగరి రాజు తెలిపారు, ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా సజ్జన్ పల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవేళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే. ఎస్ రత్నం, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి తదితరులు హాజరుకానున్నారు. అలాగే కనకమామిడి గ్రామపంచాయతీ సర్పంచ్ అంతి రెడ్డి, శ్రీ దివ్య మురళీధర్ రెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. గ్రామస్థులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర మీడియా కార్యదర్శి పానగారి యాదగిరి, మండల అధ్యక్షులు కమ్మదం నరసింహ, కోడి జుట్టు శ్రీనివాస్, సజ్జన్ పల్లి గ్రామ వార్డు సభ్యులు కత్తుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజా సమస్యలపై చర్చలు

**- వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్**



**అల్వాల్ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి )** అల్వాల్ ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాజిద్, యాదగిరి, మహేందర్ తదితరులు ఆయనతో కలిసి హాజరై ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమానికి డీసీ భోగేశ్వర్ హాజరై పలు వినతులను స్వీకరించి వాటిపై చర్చించారు. ఈ సందర్భంగా కాలనీలలో తగినంత స్ట్రీట్ లైట్లు లేకపోవడం వల్ల రాత్రి సమయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నివాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే దోమల విపరీత పెరుగుదల కారణంగా ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతున్నదని పేర్కొన్నారు. ఇప్పటికే ఆమోదం పొందిన అభివృద్ధి పనులు ఆలస్యంగా అమలవుతున్నాయని కూడా పలువురు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యలపై స్పందించిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి , ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజల సమస్యల పరిష్కారం ఆలస్యం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిదీ అని ఆయన స్పష్టం చేశారు. డీసీ భోగేశ్వర్ గారు స్పందిస్తూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతీ సమస్యను సమగ్రంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా స్ట్రీట్ లైట్లు, దోమల నివారణ చర్యలు, పెండింగ్‌లో ఉన్న పనులపై సంబంధిత విభాగాలతో చర్చించి త్వరలోనే పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసే అవకాశం లభించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, త్వ

# దళితుల ప్లాట్లపై దౌర్జన్యం... ఎట్ల ఎర్రవల్లిలో అగ్రవర్ణాల అల్లర్లు!

**- "మా ప్లాట్లు మాకు కావాలి" అన్నందుకు మూకుమ్మడి దాడి**
**- పీసరి సురేందర్ రెడ్డి అధికార దుర్వినియోగం చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్**
**- ఎమ్మెల్యే కాలే యాదయ్య పర్యటన తర్వాత గ్రామంలో ఉద్రిక్తత**
**- పోలీసుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం**
**- బాధితులకు న్యాయం చేయాలంటూ షాబాద్ వ్యాప్తంగా ఆందోళనలు**



**షాబాద్ ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి )** షాబాద్ మండలం ఎట్ల ఎర్రవల్లి గ్రామంలో దళితులపై జరిగిన దాడి తీవ్ర కలకలం రేపింది. ప్రభుత్వం ఎస్సీలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను కాజేయాలన్న యత్నంలో అగ్రవర్ణాలకు చెందిన కొందరు వ్యక్తులు దళితులపై దౌర్జన్యానికి పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు. "మా భూమి మాకు కావాలి" అని గట్టిగా అడిగినందుకే పీసరి సురేందర్ రెడ్డి ఆయన అనుచరులు మూకుమ్మడిగా దాడి చేశారని బాధితులు వాపోతున్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామ పర్యటన సందర్భంగా ప్లాట్ల పరిస్థితిని తెలుసుకునేందుకు వెళ్లిన దళితులు, తిరుగు ప్రయాణంలో బీసీ భవన్ సమీపంలో అడ్డగించబడి దాడికి గురైనట్లు తెలిపారు. ఈ ఘటనలో పలువురు దళితులు గాయపడగా, ప్రాణభయంతో అక్కడి నుంచి పారిపోయి ప్రాణాలు కాపాడుకున్నామని బాధితులు చెబుతున్నారు. దాడిలో పీసరి సురేందర్ రెడ్డి వర్గానికి చెందిన పలువురు పాల్గొన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, పోలీసుల నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధితులకు రక్షణ కల్పించి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని షాబాద్ వ్యాప్తంగా డిమాండ్లు పెరుగుతున్నాయి. ఈ ఘటన దళితుల భద్రతపై మరొకసారి ప్రశ్నార్థకం లేవనెత్తుతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి గ్రంధాల చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి



**షాబాద్ ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి )**షాబాద్ మండలంలోని శేరిగూడ గ్రామానికి చెందిన మహమ్మద్ మెహబూబ్ హైతాబాద్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆన్లైన్ షాపును రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, హైతాబాద్ సర్పంచ్ కర్రోళ్ల శాంతమ్మ యాదయ్య,సంకేపల్లిగూడ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నైయ, మాజీ సర్పంచులు మహమ్మద్ ఖజామియా పటేల్, జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి జహంగీర్, అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కావలి శ్రీరాములు, బురాన్, దస్తగిరి ,శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు కావలి రవి, బుడి గారి సత్తయ్య, నాయకులు రషీద్ పటేల్, జానీ ,హైదర్గూడం శ్రీనివాస్, కృష్ణ, శేఖర్, ప్రవీణ్, లక్ష్మణ్, నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది

# సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో మల్టీపర్పస్ హాలును ప్రారంభించిన

## - ఎమ్మెల్యే గాంధీ, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి
## - పూర్వ విద్యార్థి వి పవన్ కుమార్ ను పీఏసీ చైర్మన్ గాంధీ సన్మానించారు





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్ లో గల సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన మల్టీపర్పస్ హాల్ ను తాజా మాజీ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,నార్నె శ్రీనివాసరావు,లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్‌కు చెందిన లయన్ ఘట్టమనేని బాబు రావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ప్రస్తుత విద్యా విధానంలో స్మార్ట్ బోర్డు సాంకేతికతతో కూడిన ఆధునిక తరగతి గదులు అత్యవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి, మెరుగైన ఫలితాల సాధనలో కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. సరస్వతి శిశుమందిరాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలని, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చి దిద్దడానికి గాను శిశు మందిర్ పాఠశాల అభివృద్ధి కి సహకరించిన దాతలను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని, వీరిని ఆదర్శంగా తీసుకొని సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలని సమాజ హితం తమకు తోచిన విధంగా సహాయపడలని పిఎసి చైర్మన్ గాంధీ తెలిచేశారు. మల్టీపర్పస్ హల్ నేటి తో అందుబాటులోకి వస్తుంది అని,విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు మంచి క్రమశిక్షణ తో,సడలని పట్టుదలతో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని , మంచి చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,తల్లిదండ్రులు సమాజం గర్వపడేలా మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి గొప్ప విజయాలు సాధించాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. హాల్ నిర్మాణానికి ఉదారంగా విరాళాలు అందించిన విజేత సూపర్ మార్కెట్ చైర్మన్ మానుకొండ జగన్మోహన్ రావు, యు.వి. రమణ మూర్తి, కోడే లీలావతి,కోడే గోపాలరావు,రావిపాటి స్వప్న,వలిగే పవన్ కుమార్ తదితర దాతలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అలాగే,ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలకు సహకారం అందించిన ఇతర దాతలను కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్,నాయకులు జనార్దన్ రెడ్డి, శేఖర్ రెడ్డి పాఠశాల అధ్యక్షుడు వంగల్లు రామచంద్రారెడ్డి,ట్రెజరర్ జి.నాగభూషణరావు, ఉపాధ్యక్షుడు కె.సుదీప్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి ఎం.నరేంద్ర ప్రసాద్, సభ్యులు ధీరజ్ కుమార్, శ్రీపాల్ రెడ్డి,దుర్గా మహేశ్వరావు, పూర్వ విద్యార్థులు గోపిరెడ్డి శివారెడ్డి, వి.పవన్ కుమార్, నందకిషోర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం



**శామీర్ పేట్, కలెక్టరేట్, ఏప్రిల్ 13,(ప్రజాజ్యోతి)** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి జెడ్పి సీఈవో కాంతమ్మ తో కలిసి అదనపు కలెక్టరు (181) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదే విధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
## అర్హత కలిగిన బాలికలందరికి హెచ్పీవీ టీకా ఇవ్వాలి
## సంబంధిత అధికారులకు ఆదేశాలు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



**ఇబ్రహీంపట్నం 13 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, జిల్లా అధికారులకు ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (67) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వేసవి కాలంలో తాగునీటి కొరత రాకుండా చూడాలని, గురుకులాల్లో, వసతి గృహాలలో అర్హత కలిగిన బాలికలందరికి హెచ్పీవీ టీకా ఇవ్వాలని సంబంధిత అధికారులకి సూచించారు. అనంతరం ఈనెల 13 నుండి 18 వరకు జరిగే "అరైవ్ – అలైవ్" రహదారి భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి(రెవెన్యూ), జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఐదవ అంతస్తు భవనం నుండి దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య



**కూకట్ పల్లి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** ఐదవ అంతస్తు నుండి దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లా కు చెందిన భీమారావు (51) మూసాపేట లోని శ్రీరామ్ నగర్ కాలనీలో భార్య ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు. తరచుగా తన భార్యతో భీమారావు గొడవ పడతూ మద్యానికి బానిస అయ్యాడు. ఆదివారం రోజు అతని బావమరిది చనిపోవడంతో ఉదయం నుండి మద్యం సేవిస్తూ ఇంట్లోనే ఉన్నాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఇంట్లో ఎవరు లేని సమయంలో అతను నివాసం ఉంటున్న ఐదవ అంతస్తు బాల్కనీ నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి కి తరలించారు. ఈ మేరకు కూకట్ పల్లి పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తలకొండపల్లి ఏప్రిల్13 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో మొక్కజొన్న,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పడకల్ గ్రామ పరిసర గ్రామ రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ కమిటీ పాలకవర్గం,ప్రజాప్రతినిధులు,నాయకులు హాజరుకావాలని వారు పేర్కొన్నారు.

# రాష్ట్రాన్ని దేశం గుర్తించేల అభివృద్ధి చేసింది కేసీఆర్



బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

## కేసీఆర్ కేటీఆర్ ను విమర్శించే హక్కు స్థానిక ఎంపీ ఎమ్మెల్యేకు లేదు
## ఫార్మాసిటీ అవినీతిపై నేను చర్చకు సిద్ధం నువ్వు వస్తావా.?
## మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం 13 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గనికి ఎంపీ చామాల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేసింది ఏమి లేదని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీరు ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఎన్నిసార్లు వచ్చారు, ఎన్ని నిధులు తెచ్చారో చెప్తారా అని ఘాటుగా ప్రశ్నించారు. ఫార్మాసిటీ భూములలో అవినీతి జరిగిందన్న ఎమ్మెల్యే తీరు పట్ల, ఈ శుక్రవారం మేడిపల్లి గ్రామంలో చర్చకు నేను సిద్ధం, నువ్వు వస్తావా అంటూ ఎమ్మెల్యేకు, మంచిరెడ్డి సవాలు విసిరారు. హైదరాబాద్ ను మోడల్ హైదరాబాద్ గా అభివృద్ధి చేసింది కేటీఆర్ అని, కానీ రాష్ట్రాన్ని హైడ్రా పేరుతో సర్వ నాశనం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో భూ కబ్జాలు చేసింది ఎవరనేది త్వరలో తేలుతుందని మంచి రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మూడు సార్లు నా చేతుల్లో చిత్తుగా ఓడినా మల్ రెడ్డి రంగారెడ్డి నా పై మాట్లాడే అర్హత నీకు లేదని అన్నారు. నియోజకవర్గంలో మొన్న సర్పంచులు, నేడు కౌన్సిలర్లు, చైర్మన్ బిఆర్ఎస్ కు ప్రజలు అధిక సంఖ్యలో గెలిపించాలని అని గుర్తు చేశారు. నియోజకవర్గంలో నీ పాలన నీ ప్రభుత్వ పాలన నచ్చకనే ప్రజలు ఛీ కొడుతున్నారు. మంత్రి పదవిపై కాదు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. స్థానిక ఎమ్మెల్యే రంగారెడ్డి నియోజకవర్గంలో చేసిన అవినీతిని, త్వరలో ప్రజల ముందు పెడతానని మాజీ ఎమ్మెల్యే కిషన్ తెలిపారు.

# భట్రాజు లు అన్నిరంగాల్లో చైతన్యవంతులు కావాలి

**-సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతా రామరాజు పిలుపు..**

**- మేడ్చల్ జిల్లా (పడమర) శాఖ భట్రాజు సంఘం అధ్యక్ష,కార్యదర్శులుగా కరుణాకర్ రాజు,కృష్ణం రాజు లు ఎన్నిక..**



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి )**
రాష్ట్రంలోని భట్రాజు కులస్తులు అన్ని రంగాలలో చైతన్యవంతులు కావాలని ఆ దిశగా ముందడుగు వేద్దామని ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లేపల్లి సీతా రామరాజు పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా (పడమర) శాఖ సర్వసభ్య సమావేశం – ఎన్నికలు నియోజకవర్గ పరిది సూరారం లోని కృషి హై స్కూల్ లో జిల్లా అధ్యక్షుడు కూరపాటి కరుణాకర్ రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన తోపాటు ఎన్నికల అధికారిగా వ్యాసభట్టు బాలరాజు,పరిశీలకులు గా ఇండివర్ రాజు,దశరథ దురేందర్ రాజు లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత విద్వాంసులుగా పేరున్న తమ కులస్తుల పై కొంతమంది అజ్ఞానులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా కులస్తులందరూ ఏకమై న్యాయం జరిగే వరకు పోరాడుదామని వ్యాఖ్యానించారు. సామాజిక రాజకీయ రంగాలలో ప్రత్యేక స్థానం సంపాదించి భవిష్యత్తులో భట్రాజుల సత్తా చాటుదామని ధైర్యం చెప్పారు.. భట్రాజు సంఘ భలోపేతానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పేర్కొన్నారు. భట్రాజు అంటే సమాజంలో ఒక బాధ్యత గల పౌరుడిగా ఎదగాలన్నారు.. నూతనంగా ఎన్నికైన మేడ్చల్ జిల్లా భట్రాజు సంఘ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందించారు. వరుసగా ఏకగ్రీవంగా మూడోవ సారి జిల్లా అధ్యక్షులు గా నియమితులైన కూరపాటి కరుణాకర్ రాజు మాట్లాడుతూ భట్రాజు ఫెడరేషన్ కు రాష్ట్రప్రభుత్వం నిధులు కేటాయించి వ్యక్తిగత రుణాలివ్వాలని, పాలక మండలి ఏర్పాటు చేయాలని, తమ కులస్తులు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారి పై శిక్షించే విధంగా బీసీ అట్రాసిటీ చట్టం తెలంగాణ రాష్ట్రం తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. త్వరలోనే మహిళా విభాగాన్ని,యువజన విభాగాన్ని ఎన్నుకొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంఘం సాహితి కార్యదర్శి చక్రాల రేవతినంద్ భట్,మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం సావిత్రి,తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ జిల్లా పడమర శాఖ నూతన కార్యవర్గం :**
అధ్యక్షులుగా కూరపాటి కరుణాకర్ రాజు,కార్యనిర్వాహక అధ్యక్షులుగా కాంచనపల్లి శ్రీకాంత్ రాజు,ప్రధాన కార్యదర్శిగా లోలబట్టు కృష్ణంరాజు,ఉపాధ్యక్షులుగా తంగెళ్ల రాధాకృష్ణ భట్,వి.వి.రాఘవరాజు,కేశిపెద్ది వెంకటేశ్వరరాజు,వేమరాజు శేషంరాజు,బాహటం కృష్ణార్జున రాజు,సంయుక్త కార్యదర్శులుగా కూరపాటి శ్రీ రామరాజు (రాజు శ్రీరామ్),మొగసాటి సుధీర్ కుమార్ రాజు,వీణా వీరంరాజు,పైడికొండల జనార్ధన్ రాజు,కోశాధికారిగా చక్రహరి శ్రీనివాస రాజు,కార్యనిర్వాహక కార్యదర్శి గా పోరంకి శ్యాంప్రసాద్ రాజు,ప్రచార కార్యదర్శులుగా సరస్వతి నరేందర్ రాజు,బట్టు ప్రవీణ్ రాజు,క్రీడా కార్యదర్శిగా ఉదయభాను రామకృష్ణ రాజు,సాంస్కృతిక కార్యదర్శిగా ఉడుమూడి మధువర్మ,తో పాటు కార్యవర్గ సభ్యులుగా ఉడుమూడి సత్యవాణి,మరి కొందరు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు ధ్రువీకరించారు.

# వెనుకబడిన వర్గాలకు గృహ వసతి కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**--కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్**

**శామీర్ పేట్, ఏప్రిల్ 13,(ప్రజాజ్యోతి)** వెనుకబడిన, పేద వర్గాలకు శాశ్వత గృహ వసతి కల్పించి, ఆత్మగౌరవంతో కూడిన జీవితాన్ని అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ అన్నారు. సోమవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ, ఉద్దెమర్రి గ్రామానికి చెందిన మలగళ్ల లక్ష్మి శ్రీనివాస్ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు గృహ వసతి కల్పించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేదల జీవితాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు వెలుగులు నింపుతాయని, ప్రభుత్వం అందించే సాయం సరైన విధంగా వినియోగించుకోవాలని లబ్దిదారులకు సూచించారు. అనంతరం ఇళ్ల లబ్ధిదారులు అతిథులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ దోసకాయల లతా వెంకటేష్, నాయకులు పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్ల ప్రభాకర్



రెడ్డి, తుంకి వెంకటేష్,రాజీగళ్ళ భూపాల్, శ్రావణ్ కుమార్ గుప్తా, లక్ష్మణ్, రాంగోపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమావతి పేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు, విద్యార్థులు**





**రాజేంద్రనగర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** రాజ్యాంగ నిర్మాత, విద్యావేత్త అపర మేధావి అయినటువంటి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రేమావతి పేట మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆర్థిక సమానత్యం వర్ణవివక్ష, జాతి వివక్ష, కులవివక్ష మరియు లింగవిద ల మీద అతడు చేసిన పోరాటు గురించి. ప్రధానోపాధ్యాయురాలు మునీరా బేగం విద్యార్థులకు. కూలంకుశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినలు సంత, రేణుకా దేవి, విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో 100కు పైగా మొక్కలు విద్యార్థులు నాటించారు. పర్యావరణ పరిరక్షణలో తమ వంతు కృషి చేయాల్సిందిగా అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ నూర్జన్‌కు ఘన నివాళులు

**పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం...తెలంగాణ రాష్ట్ర ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సబియా**



**బాలానగర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ నూర్జన్‌కు తెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం స్థానికంగా నిర్వహించిన ఈ స్మారక కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమె సేవలను స్మరించుకున్నారు. నూర్జన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆశ వర్కర్స్ యూనియన్ కూకట్‌పల్లి నాయకురాలు సబియా మాట్లాడుతూ, నూర్జన్ మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆశ, అంగన్వాడీ, బీడీ కార్మికులు, మధ్యాహ్న భోజన సిబ్బంది వంటి అట్టడుగు వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఆమె జీవితాంతం అహర్నిశలు శ్రమించారని తెలిపారు. కష్టకాలాల్లో కూడా వెనుదిరగకుండా, కార్మికుల హక్కుల కోసం పోరాడిన ధైర్యవంతురాలిగా ఆమెను గుర్తుచేశారు. నూర్జన్ తన చివరి శ్వాస వరకు కార్మికుల సంక్షేమం కోసం కృషి చేశారని, ఆమె ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని సబియా అన్నారు. నేటి తరానికి ఆమె పోరాట స్ఫూర్తి మార్గదర్శకమని, సమాన హక్కులు సాధించే దిశగా అందరూ కట్టుబడి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల, సోమలత, మంజుల, పుష్ప, నజియా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమణలను తొలగించండి



**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి)** చింతల్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా సిపిఐ నాయకులు డిప్యూటీ కమిషనర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట 280 డివిజన్లో జగద్గిరిగుట్ట మెయిన్ రోడ్డు మరియు అవుట్ పోస్టునుండి హెచ్ఎంటి వెళ్లేదారిలో రోడ్డు విస్తరణ సందర్భంగా మిగిలిన భూమిలో షెడ్లు వెయ్యడం వల్ల వాహనాలను రోడ్డుపైన పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతుందని గతంలో కొన్నిచోట్ల కూల్చివేతలు జరిగినప్పటికీ తిరిగి మళ్లీ వేసుకుంటున్నారని కావున వెంటనే తొలగించి ఫుట్పాత్ ను వేయాల్సిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా బీరప్ప నగర్ నుండి మగ్దుమ్ నగర్కు వేసిన రోడ్డు వల్ల సుమారు 10 ఫీట్ల వరకు స్థలం మిగిలిపోయిందని ఆ మిగిలిన స్థలం అక్కడి వారికే కేటాయిస్తామని చెప్పి కొంతమంది డబ్బులు వసూలు చేసినట్టు సమాచారం ఉందని అలాంటిది జరగకుండా గతంలో సిపిఐ పార్టీగా వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు లేదని ఇప్పటికైనా ఆ మిగిలిన స్థలంలో చెట్లను నాటి ప్రతి శుక్రవారం జరిగే మార్కెట్ను ఇక్కడ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహారెడ్డి ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు సిపిఐ నాయకులు కృష్ణ, ఇమామ్, సామెల్, రవి పెంటయ్య పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా జరుపుకుందాం: మంచనపల్లి శ్రీనివాస్



పరిగి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని రాష్ట్రం నుండి గ్రామ స్థాయి వరకు ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్ విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన మహనీయుడని, ఆయన జీవిత పోరాటాలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఆయన రచనలు, ఆలోచనలు సమాజ సమస్యలకు మార్గదర్శకాలని,విద్యార్థులు, యువజనులు, ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ జీవితం, రచనలను అధ్యయనం చేసి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, సమస్త భారత ప్రజల నాయకుడని ఆయన స్పష్టం చేశారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు టేకులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యన్. శ్రీకాంత్



మోమిన్ పేట్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు. అతను సమానత్వం, సామాజిక న్యాయం, మరియు మానవ హక్కుల కోసం పోరాడిన నాయకుడు. అంబేద్కర్ గారి జీవితం మరియు సేవలు మనందరికీ ప్రేరణ. అతని ఆదర్శాలను పాటించడం ద్వారా మనం సమాజంలో మార్పు తీసుకురావచ్చు.

## గంగ్వార్ గ్రామంలో ఎల్ వై - ఆర్ వై కార్యక్రమం

### రోడ్డు భద్రతపై అవగాహన కల్పన

### ఎస్ఐ శ్రీశైలం యాదవ్



బషీరాబాద్ ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి బషీరాబాద్ మండలంలో గంగ్వార్ గ్రామంలో సోమవారం ఎల్ వై ఆర్ వై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపవద్దని వేగపరిమితులు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు గ్రామస్తులు యువత పెద్దలు రోడ్డు భద్రత గురించి గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, ప్రతాప్ రెడ్డి, భీమప్ప, కానిస్టేబుల్ అశోక్, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 138 వినతులు -- తక్షణ పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు



వికారాబాద్ (ప్రతినిధి, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను విన్నవిస్తూ దరఖాస్తులు సమర్పించారు. మొత్తం 138 వినతులు అందగా, భూ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహనిర్మాణం, వ్యవసాయం, ఉపాధి అంశాలపై అధికంగా ఫిర్యాదులు నమోదయ్యాయి. ప్రతి ఫిర్యాదుపై సమయపాలనతో చర్యలు తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సుధీర్, ఆర్డీఓ వాసు చంద్ర, డీఆర్డీఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సభలు ఏర్పాటు చేయాలి

### -జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ (ప్రతినిధి, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి): ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండల స్థాయిలో మండల సభలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి అన్ని మండలాల ఎం పి డి ఓ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న అధికారులు మండలం లో ఉన్న సమస్యలను గుర్తించి ప్రభుత్వ ఆదేశాల మేరకు సభలు నిర్వహించాలని, మండలంలో అధికారులు, సర్పంచులు, మండల సమాఖ్య, యూత్ అసోసియేషన్ అందరు సమన్వయంతో పనిచేస్తేనే ప్రోగ్రాం విజయవంతం అవుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, సన్నరకం వారికీ బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అన్ని పథకాల లబ్ధిదారుల నెంబర్లు లిస్టు ఇవ్వాలని, నూతనంగా అమలు చేయాల్సిన కొత్త పతకాలు అల్పాహార పథకం (ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వం-కు),ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమ పథకం, మధ్యాహ్నం భోజన పథకాలపై వివరించాలని, మండల సభ నిర్వహణకు ప్రోటోకాల్ ప్రకారం అతిదులను ఆహ్వానించాలని, ప్రోటోకాల్ వంద శాతం అమలు చేయాలనీ, మండల సభ నిర్వహణలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ సూచించారు. మండల సమస్యలను గుర్తించి ప్రత్యేక అధికారి కి తెలియజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్ పి సి ఇ ఓ సుదీర్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నీలం మధు ముదిరాజ్



దౌల్తాబాద్ ఏప్రిల్, 13(ప్రజాజ్యోతి ):కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ నూతన దంపతులను తన స్వగృహములో నీలం మధు ముదిరాజ్ ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా రెడ్డి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లమ్మ, హన్మంత్ ముదిరాజ్, నరసింహులు ముదిరాజ్, రంజిత్ ముదిరాజ్, కూర వెంకటయ్య ముదిరాజ్,అనంతయ్య, మొగులప్ప, నాగప్ప, మహిపాల్, షకీల్, మాధవ రెడ్డి,మద్దూరు సాయిలు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## గడిసింగాపూర్‌లో రోడ్ సేఫ్టీపై "అరైవ్-అలైవ్" అవగాహన కార్యక్రమం

### -ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామస్థులకు భద్రతా సూచనలు



పరిగి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామంలో రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు "అరైవ్-అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ రహదారి 163కు అనుసంధానమైన ఈ ప్రాంతంలో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసి, గ్రామస్తులకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు, సిగ్నల్స్, సైన్ బోర్డుల ప్రాముఖ్యత, ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలపై జాగ్రత్తలు, మద్యం సేవించి వాహనం నడపకూడదనే సందేశం, వేగ పరిమితులు పాటించడం, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, వాహన పత్రాలు వెంట తీసుకెళ్లడం వంటి అంశాలపై వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో బాధితులైన కుటుంబాలతో మాట్లాడి, భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి పరిగి డీఎస్పీ శ్రీనివాస్, సీఐ ఎస్. శ్రీనివాస్ రెడ్డి తోపాటు ఎస్ఐలు హాజరై గ్రామస్తులకు సూచనలు చేశారు. అలాగే గ్రామ పోలీస్ అధికారులు (వీపీవోలు) తో కలిసి ప్రతి గ్రామపంచాయతీలో ఇలాంటి రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

- -- మృతుల్లో భార్య, భర్త,కూతురు
- -- గాయాలతో బయటపడిన 13 ఏండ్ల బాలుడు
- -స్వగ్రామానికి వెళ్తుండగా ఘటన
- -శోకసంద్రంలో బంధువులు కుటుంబీకులు







పెద్దేముల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం తట్టేపల్లి గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటీని ఢీ కొట్టిన లారీ స్కూటీనిపై వెళ్తున్న ముగ్గురు కుటుంబ సభ్యులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో భార్య, భర్త, కూతురు ముగ్గురు ప్రమాద ప్రాంతంలోనే మృతి చెందగా కుమారుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన సంబంధించి స్థానికులు,పెద్దేముల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దేముల్ మండలం తట్టెపల్లి గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరగడంతో అందరూ పరుగులు తీశారు. స్థానికుల సమాచారం ప్రకారం మెదక్ జిల్లా జహీరాబాద్‌కు చెందిన కవిరాజ్(40)అతని భార్య పావని(35), కూతురు కీర్తన(11)కుమారుడు కార్తిక్(13)లు స్కూటీపై వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు చెప్పారు. సోమవారం ఉదయం పెద్దేముల్ మండలం రుక్మాపూర్ నుంచి స్వగ్రామానికి కవిరాజ్ స్కూటీపై భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి జహీరాబాద్‌కు బయల్దేరే క్రమంలో మార్గ మధ్యలోని తట్టెపల్లి సమీపంలోకి రాగానే ఎదురుగ వస్తున్న వైపు ఓ లారీ స్కూటీని ఢీ కొట్టింది దీంతో రోడ్డుపైన చెల్లాచెదురుగా పడిపోయిన కుటుంబ సభ్యులలో భార్య భర్తలు ఇద్దరితోపాటు కూతురు అక్కడే ప్రాణాలు విడిచారు. కుమారుడు కార్తీక్ మాత్రం గాయాలతో బయటపడ్డాడు. గమనించిన స్థానికులు పెద్దేముల్ పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలతో బయటపడిన కుమారుడుని ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతున్నాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకున్న పెద్దేముల్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## అందరివాడు... మనందరి వాడు

**అంబేద్కర్ ఆశయాలకు నివాళి ఏప్రిల్ 14 జన్మదినం సందర్భంగా కవితా రూపంలో ఘన నివాళి**

**పరిగి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):**

అందరివాడు... మనందరి వాడు
అక్షరాలను ఆయుధాలుగా మార్చిన మహా మేధావి
రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
అందరివాడు... మనందరి వాడు
కులం లేని సమాజం కోసం పోరాడిన యోధుడు
సమానత్వ దీపం వెలిగించిన మార్గదర్శి
న్యాయవాది... ఆర్థికవేత్త...
రాజకీయ నేత... సంఘసంస్కర్త...
అన్ని రంగాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు
భీమ్ రావ్ రామ్ జీ అంబేద్కర్
సామాజిక న్యాయం కోసం సాగిన యాత్రలో
విద్యా సమానత్వం కోసం చేసిన పోరాటంలో
నవయుగ శిల్పిగా నిలిచిన ఆయన సేవలకు
భారతరత్న సత్కారం సాక్ష్యం
అందరివాడు... మనందరి వాడు
ఆయన బాట... మన బాట కావాలి
ఆయన దారి... మన దారి కావాలి
ఆ మహనీయుని ఆశయాలతో ముందుకు సాగుదాం
సమానత్వ సమాజం నిర్మిద్దాం
సాధిద్దాం... సాధిద్దాం...
అంబేద్కర్ గారి కలలు సాధిద్దాం

--- రచన: ఎండి ఉస్మాన్ అలీ
బహుజన సాహిత్య అకాడమీ
డా. ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు గ్రహీత



# బైకుతో సహా నీటిలో మునిగి కానిస్టేబుల్ దుర్మరణం..



**యాలాల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** విధి నిర్వహణ ముగించుకుని ఇంటికి వెళుతున్న ఒక పోలీస్ కానిస్టేబుల్ ప్రాణాలను నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి బలితీసుకుంది. చీఫ్ విప్ మహేందర్ రెడ్డికి భద్రతా సిబ్బందిగా (సెక్యూరిటీ) పనిచేస్తున్న కానిస్టేబుల్ వి. నర్సింలు (30) ప్రమాదవశాత్తు బ్రిడ్జి గుంతలో పడి మృతి చెందారు. ఈ విషాద ఘటన వికారాబాద్ జిల్లా యాలాల మండల పరిధిలో చోటుచేసుకుంది. బషీరాబాద్ మండలం రెడ్డిగణాపూర్ గ్రామానికి చెందిన నర్సింలు, ఆదివారం తాండూరులో జరిగిన భద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో బందోబస్తు విధులు నిర్వహించారు. విధులు ముగించుకుని సోమవారం తెల్లవారుజామున బైకుపై తన స్వగ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలో యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై కొత్తగా నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద ప్రమాదం జరిగింది. రాత్రి సమయం కావడంతో, చీకట్లో బ్రిడ్జి కోసం తవ్విన భారీ గుంతను ఆయన గమనించలేకపోయారు. దీంతో బైకుతో సహా ఆ గుంతలో పడిపోయారు. ఆ సమయంలో చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో, గుంతలోని నీటిలో ఊపిరాడక నర్సింలు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ఉదయం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి, స్వయంగా గుంతలోని నీటిలోకి దిగి నర్సింలు మృతదేహాన్ని మరియు బైకును వెలికితీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొన్ని నెలల క్రితమే నర్సింలు దంపతులకు పుట్టిన పసిపాప మృతి చెందగా, ఇప్పుడు నర్సింలు కూడా మృత్యువాత పడటంతో ఆ కుటుంబంలో తీరని విషాదం అలుముకుంది. రక్షణ చర్యలు (బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు) ఏర్పాటు చేయకుండా గుంతలు తవ్విన కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే ఈ ప్రాణనష్టానికి కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# ఆడబిడ్డలకు పెళ్లి కానుకగా రూ 3000 పంపిణీ

## -జలాల్ పూర్ సర్పంచ్ జైవీర్ లాల్

**బషీరాబాద్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జలాల్పూర్ గ్రామంలో ఆడబిడ్డలకు పెళ్ళికానుకగా రూపాయలు 3000 ఆదివారం వార్డ్ మెంబర్ చెంచు మొగులమ్మ కుమార్తె వివాహాకార్యక్రమంలో సర్పంచ్ జై వీర్లాల్ 3000 రూపాయలు తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధితోపాటు ఆడబిడ్డల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవడం తమ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నమని పేర్కొన్నారు. ఇలాంటి పథకాల ద్వారా గ్రామంలో ఆడబిడ్డలకు ప్రోత్సహం లభిస్తుందని గ్రామస్తుల అభిప్రాయ వ్యక్తం చేశారు. ఆడపిల్లల పెళ్ళికానుకగా 3000 రూపాయలు సర్పంచ్ అందించినందుకు తల్లిదండ్రులు సర్పంచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు నగేష్, వెంకటమ్మ



లచ్చు నాయక్, మొగులమ్మ, కాంగ్రెస్ కార్యకర్తలు మొగులప్ప శీను, సంజీవ్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుక




**కోడంగల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సోమవారం కళాశాల ఎన్. ఎస్. ఎస్ యూనిట్లు మరియు రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యానికి పునాదియైన, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి ప్రజాస్వామ్యానికి ఊపిరిలూదిన మహనీయుడు డా. బి. ఆర్. అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల పరిరక్షణకు మరియు సామాజిక న్యాయ సాధనకు అనేక పరిరక్షణలున్నాయన్నారు. ఆర్టికల్ 14 సమానత్వాన్ని, ఆర్టికల్ 15 వివక్ష నిర్మూలనను, ఆర్టికల్ 17 అంటరానితనం నిషేదాన్ని, ఆర్టికల్ 21 వ్యక్తిగత స్వేచ్ఛను, ఆర్థికల్స్ 25-28 మత స్వాతంత్ర్యాన్ని భారత పౌరులకు కల్గిస్తాయన్నారు. వ్యక్తి ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినపుడు ఆర్టికల్ 32 లేదా రాజ్యాంగ పరిహార హక్కు ద్వారా సుప్రీంకోర్టులో సాధించవచ్చునన్నారు. అందువల్లనే డా. బి. ఆర్. అంబేద్కర్ ఈ హక్కును రాజ్యాంగానికి గుండె మరియు ఆత్మ గా పేర్కొన్నారన్నారు. అంబేద్కర్ సామాజిక సమానత్వం, కుల నిర్మూలన, మహిళా సాధికారత, మరియు అణగారిన వర్గాల విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాల విముక్తికి, సామాజిక న్యాయం మరియు సమానత్వ సాధనకు "విద్య నేర్వండి, పోరాటం చేయండి, సంఘటితం అవ్వండి" అను గొప్ప పిలుపునిచ్చారన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగానికి అనుగుణంగా నడుచుకొని రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ. క్యూ. ఎ. సి కోఆర్డినేటర్ టి. రాంబాబు, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం అధికారి డా. ఇ. సోమ్లా, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు యం. నారాయణ ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## జిల్లా ఆసుపత్రి సేవలపై అదనపు కలెక్టర్ సమీక్ష





**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి):** రోగులకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆయన, వైద్య సిబ్బంది హాజరు, చికిత్స విధానం, ఔషధాల లభ్యతపై సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా సదరం కేంద్రాన్ని కూడా తనిఖీ చేసి, వికలాంగులైన వారికి శారీరక, మానసిక, చూపు, వినికిడి పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు జారీ చేయాలని సంబంధిత వైద్యులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి తదితర వైద్యులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ముందడుగు --ట్రాఫిక్ బ్యారికేడ్లు అందించిన చత్రాజీ హాస్పిటల్




**పరిగి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** పరిగి పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ భద్రతను మెరుగుపరచే విధంగా ముఖ్యమైన చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో చత్రాజీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చే డాక్టర్ సారా రాజేందర్ ఆధ్వర్యంలో పరిగి పోలీస్ స్టేషన్‌కు ట్రాఫిక్ బ్యారికేడ్లను విరాళంగా అందించారు. ఈ బ్యారికేడ్లను పోలీసు, ఆర్టీవో, మున్సిపల్ శాఖల అధికారులు ఉమ్మడిగా ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని ముఖ్యమైన జంక్షన్ల వద్ద వీటిని ఏర్పాటు చేశారు. దీంతో ట్రాఫిక్ నియంత్రణ సులభతరం కావడంతో పాటు ప్రమాదాల సంఖ్య తగ్గే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. ప్రజల ప్రాణ భద్రత కోసం ముందుకు వచ్చి ఈ సహకారం అందించిన చత్రాజీ హాస్పిటల్ నిర్వాహకులను అధికారులు అభినందించారు. స్థానికులు కూడా ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత పెరగాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, సిఐ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్, మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య, ఎస్ఐ మోహనకృష్ణ, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి

### -తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్



**కొడంగల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి న్యూస్ :** అమెరికాతో వాణిజ్య ఒప్పందం మూలంగా భారత రైతాంగం, వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతింటుందని, తక్షణమే ఈ ఒప్పందాలను రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అన్నారు, సోమవారం హైదరాబాద్ లోని ఇంద్ర పార్క్ వద్ద రైతు సంఘాలు నిర్వహించిన ధర్నాలో పాల్గొని ఆయన మాట్లాడుతూ అమెరికా భారత్ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు, పీయూస్ గోయలను మంత్రి పదవి నుండి తొలగించాలన్నారు, రైతులకు సబ్సిడీ, బోనస్ లు కొనసాగించాలన్నారు, స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం 50 శాతం మద్దతు ధరల చట్టం చేయాలన్నారు, రైతు రుణాల్ని మాఫీ చేయాలన్నారు, పంటల బీమా పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలన్నారు, నూతన వ్యవసాయ మార్కెట్ చట్టం రద్దు చేయాలన్నారు, విత్తన విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు, వి బి జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.